ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్సార్

- వైఎస్సార్ సీపీ భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు
- మహానేతకు ఘనంగా నివాళులర్పించిన నాయకులు, అభిమానులు



చిట్టివలస ఈఎస్ఐ ఆస్పత్రి వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



టి.నగరపాలెంలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ భీమిలి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు, నాయకులు

తగరపువలస: దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నారని వైఎస్సార్ సీపీ భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మహానేత వర్ధంతి సందర్భంగా భీమిలి నియోజకవర్గంలోని వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాల వద్ద మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. భీమిలి మండలం టి.నగరపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడడంతోపాటు రైతులు, మహిళలు, కార్మికులు, విద్యార్థుల ఉన్నతికి వైఎస్సార్ కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలు, అభివృద్ధి అందించడమే ధ్యేయంగా గడచిన అయిదేళ్లలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పరిపాలన సాగించారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి వాసురాజు, పార్టీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు కొయ్య రామకృష్ణారెడ్డి, మజ్జి సూరినాయుడు, మజ్జి శ్రీనివాసరావు, చెల్లూరి నగేష్, కాద సూర్యనారాయణ, పొట్నూరు చంద్రశేఖర్, శిరిగుడి ఈశ్వరరావు, ఉండబట్ల చిన్నారావు, కేపీ సత్యనారాయణ, దూడ ధనంకొండ, మద్దిల శివ, రాజగిరి కృష్ణారావు, పల్లి అప్పారావు, ఇద్దిపల్లి నరసింగరావు, దుంపల ప్రభాకర్, పల్లా సన్యాసిరావు, వాండ్రాసి సతీష్, రవ్వ ఈశ్వరరావు, తమ్మిన సీతారామ్, మల్లేటి హరి, చిల్ల దేవిచిట్టి, కొయ్య రామకృష్ణ, గంధవరపు ఉష, తుపాకుల అప్పలస్వామి, చిల్ల శ్రీను, దల్లి అప్పలరెడ్డి, బోని శ్రీను, చిరంజీవి, రాజగిరి రామచంద్రరావు, తమ్మిన నరేంద్ర, తమ్మిన అప్పారావు, పొట్నూరు అచ్యుతరావు పాల్గొన్నారు.

- తగరపువలస అంబేడ్కర్ కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, ఉప్పాడ నాగేశ్వరరావు, జీరు వెంకటరెడ్డి, చింతగుంట శివ, కుంచా శివరామకృష్ణ, వెంపాడ వెంకటరమణ, పందిరి విజయ్‌కుమార్, తమ్మిన కూర్మారావు, దుంప సాయిరెడ్డి, తమ్మిన నరసింగరావు, గిడుతూరి మురళి, లెంక రమేష్, నీలాపు రామిరెడ్డి, గిడుతూరి వెంకటరావు, చిల్ల వెంకటరమణ నివాళులర్పించారు. జీరుపేటలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు.
- బైపాస్‌రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ 2వ వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, అక్కరమాని మంగరాజు, చిప్పాడ వెంకటేష్, తెడ్లాపు అప్పలరాజు, చిల్ల సూర్యనారాయణరెడ్డి, శీరపు శ్రీరాములు, పీతల వెంకట అప్పారావు, కోసన సూరిరెడ్డి, నమ్మి మాధవ, బోర రామారావు, నీలాతి రాము, సరగడ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.
- చిట్టివలస ఈఎస్ఐ ఆస్పత్రి వద్ద 2వ వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకరరెడ్డి, చేట్ల ఎల్లయ్యరెడ్డి, చిల్ల బాబయ్యరెడ్డి, చిల్ల గణేష్‌రెడ్డి, జగన్నాథ ఎల్లాజీ, చేట్ల శ్రీనివాసరెడ్డి, కంబుపు కనకరెడ్డి, చేట్ల అప్పలసూరమ్మ, జీరు పద్మ, శిల్లా వంశీరెడ్డి తదితరులు వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు.



వేములవలస కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆనందపురం మండల నాయకులు



నీళ్లకుండీలు జంక్షన్‌లో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

మహానేతకు ఘన నివాళి..

మధురవాడ: మధురవాడ పీహెచ్‌సీ వద్ద ఏపీ నగరాలు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పీహెచ్‌సీ వద్ద పేదలకు రొట్టెలు, పండ్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో పిళ్లా సూరిబాబు, నాగోతి తాతారావు, చేకూరి రజని, తమ్మినేని వరలక్ష్మి, బంగారు ప్రకాష్, పసుపులేటి గోపి, రామిరెడ్డి, గోపి, పాపారావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 5వ వార్డు వైఎస్సార్ కాలనీలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతిన హనుమంతరావు ఆధ్వర్యంలో బండారు శివలక్ష్మి, జీఎస్‌రెడ్డి, ఎస్. బాబ్జి, చిరంజీవి, నాగోతి చిన్న, ముచ్చు రామారావు, అప్పారావు మహానేతకు నివాళులు అర్పించారు.
- చంద్రంపాలెం బాపూజీ కళా మందిరం వద్ద పార్టీ జిల్లా నాయకుడు పిళ్లా సూరిబాబు ఆధ్వర్యంలో వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు, పోతిన పైడిరాజు, పిళ్లా చంద్రశేఖర్, నాగోతి తాతారావు తదితరులు వైఎస్సార్‌కు నివాళులు అర్పించారు. పిళ్లా అప్పన్న, పీస రామారావు, జగ్గుపిల్లి నరేష్, పిళ్లా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస: దివంగత మహానేత వైఎస్సార్‌కు ఆనందపురం మండలంలో ఘనంగా నివాళులర్పించారు. వేములవలస కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గంర్రెడ్డి శ్రీనివాస్, పాండ్రంగి అప్పారావు, బంక కృష్ణంనాయుడు, వైస్ ఎంపీపీలు పాండ్రంగి శ్రీను, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు కలిమి గంగరాజు, కాళ్ల గౌరి, కోరాడ అప్పలస్వామి నాయుడు, కోరాడ సాధూరాంబాబు, చందక అప్పలస్వామి, బంక శ్రీను, గంటా జగదీష్, దొంతల కనకరాజు, ముసలినాయుడు, చందక సూరిబాబు, గుసిడి వెంకటరమణ, షిణగం ఎర్రయ్య, గుసిడి ముత్యాలు, రౌతు శ్రీను, జిన్నాల వెంకటరమణ, పడాల రాము, కోల అప్పలస్వామి పాల్గొన్నారు.

- నీళ్లకుండీలు జంక్షన్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి కోరాడ వెంకట రమణారావు, లెంక రాంబాబు, పల్ల రమణ, షిణగం రాంబాబు, షిణగం అప్పలరాజు, రౌతు శ్రీను తదితరులు నివాళులర్పించారు.
- వెల్లంకిలో వైఎస్సార్ విగ్రహానికి ఎస్.చంద్రమౌళి, పిన్నింటి వెంకటరమణ తదితరులు నివాళులర్పించారు.

కొమ్మాది: బోరవానిపాలెం వద్ద వైఎస్సార్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతు, స్థానిక నాయకులు జీఎస్ రెడ్డి, ముచ్చు రామారావు, సురేష్, పరదేశి తదితరులు నివాళులర్పించారు.

సంక్షేమ ప్రదాత డాక్టర్ వైఎస్సార్..

మధురవాడ/పీఎంపాలెం: జీవీఎంసీ 6వ వార్డు పీఎం పాలెం క్రికెట్ స్టేడియం సమీపంలో జరిగిన కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), సిరి సహస్ర తదితరులు మహానేత విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ 5, 6, 7, 8 వార్డుల అధ్యక్షులు, ఇతర నాయకులు పోతిన హనుమంతరావు, బొట్ట అప్పలరాజు, పోతిన ప్రసాద్, పోతిన శ్రీనివాసరావు, గుడ్ల పోలిరెడ్డి, కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, డాక్టర్ గాదె రోశిరెడ్డి, చెన్నాదాసు, వంకాయల మారుతీ ప్రసాద్, పిళ్లా సుజాత, బెందాలం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం: పద్మనాభం జంక్షన్‌లో వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, మద్ది జంక్షన్‌లోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, అనంతవరం జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకుడు కిలపర్తి సత్యనారారయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఈర్ల ఈశ్వరరావు, చందక శ్రీను, తాలాడ పద్మనాభం, జి.వి.కె.కె.వర్మ, కోన రమణ, మరగడ అప్పారావు, గాడు అప్పలరాజు, సుంకర నారాయణరావు, తోనంగి అప్పలనాయుడు, అట్టాడ అప్పారావు, సుంకర పైడన్న, బోని చైతన్య పాల్గొన్నారు.



తగరపువలస అంబేడ్కర్ కూడలిలో నివాళులర్పిస్తున్న జీవీఎంసీ ఒకటో వార్డు నాయకులు



బైపాస్‌రోడ్డులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న రెండో వార్డు నాయకులు



వెల్లంకిలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మధురవాడ పీహెచ్‌సీ వద్ద పేదలకు పండ్లు, రొట్టెలు పంచుతున్న పోతిన శ్రీనివాసరావు తదితరులు

జననేత వైఎస్‌కు ఘన నివాళులు..

భీమునిపట్నం: భీమిలి మూడవ వార్డులో పార్టీ వార్డు అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో పెద్దబజారు మెయిన్‌రోడ్డు వద్దనున్న వైఎస్ఆర్ విగ్రహానికి, చిన్నబజారులో ఉన్న విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పళ్లు, రొట్టెలు అందించారు. కదిరి ఎల్లాజీ, మైలపల్లి లక్ష్మణరావు, వాసుపల్లి కొండబాబు, పాసి స్వర్ణలత, పిన్నింటి ఎర్రయ్యరెడ్డి, ముక్కి కృష్ణ, రాంభుక్త ప్రభాకర్‌నాయుడు, అనపర్తి సూర్యప్రకాశరావు, బూర నాగరాజు, బోని సంజీవరావు, కొంకుపూడి ఎర్రిబాబు, పీతల శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

జననేతకు ఘన నివాళులు..

కొమ్మాది: జీవీఎంసీ 8వ వార్డు సాగర్‌నగర్ కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నొడగల రాంబాబు, బెందాళం పద్మావతి, చెన్నాదాస్, మాదు చంటి, దువ్విూవాసు, రమణమూర్తి, పాపారావు, పవన్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- 4వ వార్డు పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు బోర రామకృష్ణ, మేరుగు చిన్నారావు, వాండ్రాసి సన్యాసిరావు, అప్పలరాజు, వేముల ఈశ్వర్‌రెడ్డి, అచ్యుత్, కోడిబోయిన హరి ఇతర ముఖ్యనాయకులు నివాళులు అర్పించారు.

అడవివరంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

సింహాచలం: దివంగత మహానేత వైఎస్సార్ వర్ధంతిని 98వ వార్డు పరిధి అడవివరంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆయన తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర పథకాలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు, అప్పన్న భక్తులకు పులిహార పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు మాజీ అధ్యక్షుడు పీతల అప్పలరాజు, అడవివరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, పార్టీ నాయకులు కర్రి సత్తిబాబు, లంక సత్తిబాబు, గుడ్ల గురునాథరెడ్డి, ఆదిరెడ్డి, చిరంజీవిరావు, పీతల విష్ణుమూర్తి, టి.రాము, దమ్ము ఎర్రాజీరావు, ఎస్.చిన్నారావు, రాంభుక్త ప్రసాద్, మజ్జి ధర్మా, మజ్జి అప్పలరమణ, బోర ప్రసాద్‌రెడ్డి, బోర మోహనరెడ్డి, ఎస్.అప్పారావు, పాలూరి సూరిబాబు, శిడగం తాతబాబు, రీసు రాము, అక్కిరెడ్డి శేషు, కొల్లు శ్రీను, ప్రసాద్, బర్ల వరహానరసింహం తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌కాలనీలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న హనుమంతరావు తదితరులు



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతు



అడవివరంలో పులిహోర అందిస్తున్న 98వ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు తదితరులు



క్రికెట్ స్టేడియం సమీపంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న చిన్న శ్రీను, ఇతర నాయకులు



పద్మనాభంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ గిరిబాబు తదితరులు



భీమిలి 3వ వార్డు మెయిన్‌రోడ్డులో వైఎస్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న పార్టీ నాయకులు



సాగర్‌నగర్ వద్ద వైఎస్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వార్డు అధ్యక్షుడు పోలిరెడ్డి, నాయకులు



వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దౌలపల్లి కొండబాబు, నాయకులు

క్లుప్తంగా

విద్యుత్ సరఫరాకు రేపు అంతరాయం

తగరపువలస: ఆనందపురం సబ్‌స్టేషన్ పరిధిలోని ఆనందపురం, పెద్దిపాలెం, బోని ఫీడర్‌లలో నిర్వహణ పనుల కారణంగా గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. ఈ అంతరాయం కారణంగా వేములవలస, లొడగలవానిపాలెం, ఆనందపురం, సత్యకల్యాణ అపార్ట్‌మెంట్, బంటుపల్లి వారి కళ్లాలు, వెల్లంకి, పెద్దిపాలెం, పొడుగుపాలెం, కుసులవాడ, జగన్నాథపురం, వెంకటాపురం, చందక ప్రాంతాల గృహ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని అధికారులు తెలిపారు.

సున్నిపాకుండలతో అమ్మవారికి అలంకరణ



ప్రత్యేక అలంకరణలో రాస పోలమాంబ

తగరపువలస: భీమిలి మండలం మజ్జివలస గ్రామదేవత రాస పోలమాంబ అమ్మవారిని మంగళవారం 120వ అలంకరణలో భాగంగా సున్నిపాకుండలతో అలంకరించారు. ఈ అలంకరణకు గాను మజ్జివలసకు చెందిన కొప్పుల బ్రదర్స్ సహాయ సహకారాలు అందించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

35 మంది రక్తదానం

పద్మనాభం: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా పద్మనాభంలోని అనంత పద్మనాభ స్వామి కల్యాణ మండపంలో మంగళవారం నిర్వహించిన శిబిరంలో 35 మంది రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని జనసేన భీమునిపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి పి.సందీప్, భీమునిపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కె.రామస్వామి నాయుడు సందర్శించారు.

ఖాళీ స్థలం పరిశీలన

భీమునిపట్నం: భీమిలి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలోని ఖాళీ స్థలాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. ఇక్కడి మెయిన్ రోడ్డు విస్తరించనున్న నేపథ్యంలో ఆ ఖాళీ స్థలంలో షాపులు నిర్వహిస్తే ఎలా ఉంటుందో చూశారు. స్థానిక అధికారులతో ఈ విషయంపై మాట్లాడారు. అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని గంటా తెలిపారు.

వృద్ధుడి అదృశ్యం



సాంబమూర్తి

పీఎం పాలెం: ఓ వృద్ధుడు అదృశ్యంపై పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. ఇందుకు సంబంధించి స్థానిక సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... కొమ్మాదిలోని ఓ అపార్టుమెంట్‌లో దంతులూరి సాంబమూర్తి (64) కుటుంబంతో నివసిస్తున్నారు. ఇటీవల అతని భార్య మరణించింది. అప్పటి నుంచి మానసికంగా కుంగిపోతున్నాడు. డిప్రెషన్‌లో ఉన్న సాంబమూర్తి సోమవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి తిరిగిరాలేదు. అతని ఆచూకీ తెలిస్తే పీఎం పాలెం పోలీస్‌లకు లేదా 94407 96060కు సమాచారం అందించాలని సీఐ బాలకృష్ణ కోరారు.

సీడబ్ల్యూసీకి ఐఐఏఎం బీ స్కూల్ విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో ఆచార్య కృష్ణమోహన్ తదితరులు

ఎంవీపీ కాలనీ : ప్రతిష్ఠాత్మక ఛేంజ్ మేకర్స్ - వరల్డ్ కప్ (సీడబ్ల్యూసీ)కి ఎంవీపీ కాలనీ ఐఐఏఎం బిజినెస్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు స్కూల్ డైరెక్టర్ జనరల్ ఆచార్య కృష్ణమోహన్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను స్కూల్ యాజమాన్యం తరఫున అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనైటెడ్ నేషన్స్ సస్టైనబుల్ డవలప్‌మెంట్ సంస్థ వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్ (1ఎం1బీ) ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ ఎంపికలు చేసినట్లు తెలిపారు. డాక్టర్ వరలక్ష్మి సీరమ్ నేతృత్వంలో కిచెన్ గ్రీన్ టీమ్ ప్రాజెక్టు ద్వారా తమ విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. తుది జాబితాలో 50 మంది విద్యార్థులు ఎంపికై న్యూయార్క్‌లోని యునైటెడ్ నేషన్స్ కార్యాలయంలో జరిగే 1ఎం1బీ యాక్టివేట్ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొంటారని తెలిపారు. ప్రస్తుతం తుది పోటీకి తమ బీస్కూల్ విద్యార్థులు సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు.

ముళ్ల పొదల్లో చిక్కుకుని కల్లుగీత కార్మికుడి మృతి



గొర్రెల చిట్టిబాబు (ఫైల్)

తగరపువలస: భీమిలి మండలం పాత మూలకుద్దుకు చెందిన గొర్రెల చిట్టిబాబు (39) అనే కల్లుగీత కార్మికుడు చిప్పాడ కొండవాలు ప్రాంతంలో చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ ముళ్ల పొదల్లో చిక్కుకుని మృత్యువాత పడ్డాడు. మృతుని తండ్రి అప్పారావు ఈ సందర్భంగా భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీజన్‌లో కల్లు గీయడం, కొబ్బరి బోండాలు దిండడం వంటి పనులు చేస్తుండే చిట్టిబాబు సోమవారం చీకటి పడిన తర్వాత చెరువు వద్ద చేపల వేటకు వెళ్లి వల వేశాడు. ప్రమాదవశాత్తూ చెరువులోకి జారి పడ్డ చిట్టిబాబు కాలికి వల తగులుకుని చిక్కుకుపోయి అనంతరం ముళ్లపొదల్లోకి వెళ్లి చనిపోయాడు. రాత్రంతా చుట్టుపక్కల వెదికినా చిట్టిబాబు జాడ తెలియలేదు. మంగళవారం వేకువజామున 4 గంటల సమయంలో అప్పారావు వెతుకుతుండగా ముళ్ల పొదల్లో చిక్కుకుని మృతి చెందిన చిట్టిబాబును గుర్తించారు. మృతునికి పదేళ్ల క్రితం గౌరి అనే యువతితో వివాహం కాగా వారికి 9 ఏళ్ల కుమార్తె జాను, 7 ఏళ్ల కుమారుడు బాబు ఉన్నారు. చిట్టిబాబు మృతి పట్ల భీమిలి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి



డిపోను పరిశీలిస్తున్న ఆర్ఐ కోటి

సాక్షి ఎఫెక్ట్..

కొమ్మాది: ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషన్ డిపోలు నిర్వహించాలని ఆర్ఐ కోటి సూచించారు. జీవీఎంసీ 8వ వార్డు ఎండాడ ఎస్సీ కాలనీ వద్ద 599 నంబరు రేషన్ డిపో నిత్యం మూసేసి ఉండటంతో 'రైస్ కోసం కాల్ చేయండి' అనే శీర్షికతో మంగళవారం సాక్షి పత్రికలో ప్రచురించిన వార్తకు ఆర్ఐ స్పందించారు. ఇందులో భాగంగా అక్కడి డిపోను మంగళవారం పరిశీలించారు. సమయం ప్రకారం ప్రతీ నెల 1వ తేదీ నుంచి 15 వరకు డిపోను తెరిచి ఉంచాలని నిర్వాహకురాలు వి.వి.లక్ష్మిని ఆదేశించారు. స్థానికుల నుంచి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

నేత్రదానంపై అవగాహన అవసరం



అంబేడ్కర్ కూడలిలో ప్రదర్శన నిర్వహిస్తున్న సంగివలస అనిల్ నీరుకొండ మెడికల్ విద్యార్థులు

తగరపువలస: నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా మంగళవారం సంగివలస అనిల్ నీరుకొండ మెడికల్ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఒక దాత గరిష్ఠంగా 10 మందికి దృష్టిని అందించగలడని... మరణానంతరం కూడా మన కళ్లు ఇతరులకు వెలుగు, గౌరవంతో జీవించే అవకాశం ఇస్తాయన్నారు. మధుమేహం, రక్తపోటు ఉన్నవారు ఏ వయసు వారైనా కూడా నేత్రదానం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ పీవీ సుధాకర్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ బీవీఎస్ రత్నకుమారి, అధ్యాపకులు బి.ధర్మరాజు, రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల కాలనీల్లో పాగా

కామన్ స్థలంలో అక్రమ నిర్మాణం



వాంబేకాలనీ మెయిన్ రోడ్డులోని కామన్ ఏరియాలో అనధికార నిర్మాణం

మధురవాడ: జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల పేదల అవసరాల కోసం ఉపయోగపడాల్సిన కామన్ స్థలాలు కొందరు నోరున్న వ్యక్తుల పరం అవుతున్నాయి. ముఖ్యంగా మారికవలస, వైఎస్సార్ కాలనీ, పీపీ 1, పీపీ 2, కే1, కే2, బక్కన్నపాలెం-2 జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలు, వాంబేకాలనీల వంటి వాటిల్లో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి కనబడుతోంది. జీవీఎంసీ 7వ వారు వాంబేకాలనీకి చెందిన వ్యక్తి కామన్ ఏరియాని ఆక్రమించి దర్జాగా షెడ్ నిర్మాణం చేస్తున్నాడు. ఇలాంటి వాటి వలన సామాజిక అవసరాలతో పాటు ప్రమాదం జరిగినప్పుడు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇక్కడ కనీసం కాల్వని కూడా విడిచి పెట్టకుండా చకచక నిర్మాణ పనులు సాగిస్తున్నా సచివాలయ ప్లానింగ్ సెక్రటరీకి కనిపించక పోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నానో యూరియాతో భూమికి పోషకాలు

తగరపువలస: ఆనందపురం మండలం గొట్టిపల్లి గ్రామ పంచాయతీలో ఆత్మ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు నానో యూరియా వినియోగంపై అవగాహన కల్పించారు. వ్యవసాయశాఖ భీమిలి ఏడీ బి.విజయప్రసాద్ మాట్లాడుతూ సాంప్రదాయ యూరియా నేల భూసారాన్ని తగ్గిస్తుందన్నారు. నానో యూరియా వినియోగం వల్ల ఆకుల ద్వారా పంటకు అవసరమైన పోషకాలు అందుతాయన్నారు. డ్రోన్ సాయంతో పిచికారి చేస్తే 20 నిమిషాల్లో ఎకరానికి రూ.500 ఖర్చుతో పని అయిపోతుందన్నారు. ఏవో చావా సంధ్యారత్నప్రభ మాట్లాడుతూ మండలంలోని ఆనందపురం, బోని, గొట్టిపల్లి గ్రామ పంచాయతీల్లో రైతులకు నానో యూరియా అందుబాటులో ఉందన్నారు. పెద్దిపాలెంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయాధికారి కొత్తూరు అప్పలస్వామి రైతులకు ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. వరి పంటకు ఎకరాకు 20 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్, 50 కిలోల డీఏపీ వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యానవన సహాయకురాలు భాగ్యరేఖ, తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

సాక్షి ఎఫెక్ట్..



సచివాలయంలో ఫైల్స్ పరిశీలిస్తున్న జెడ్సీ కనకమహాలక్ష్మి

కొమ్మాది: జీవీఎంసీ 8వ వార్డులోని పలు సచివాలయాల్లో అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై జోన్ - 2 కమిషనర్ కనకమహాలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛన్ల నగదు అందించేందుకు వృద్ధులను సచివాలయానికి రప్పించడంపై మంగళవారం సాక్షి పత్రికలో ప్రచురితమైన 'సచివాలయానికి రప్పించి పింఛన్ల' పంపిణీ అనే వార్తకు ఆమె స్పందించారు. ఇందులో భాగంగా రుషికొండ, ఎండాడ, సాగర్‌నగర్ సచివాలయాల్లో మంగళవారం ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అధికారులంతా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, అందుకు విరుద్ధంగా ఉద్యోగం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రతి సచివాలయంలోనూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.